
RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 211
గురువారం, జూలై 16, 2026, పేజీలు - 4 వెల : 2/-

# తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

## వారికి ప్రతినెలా రూ. 5 వేలు..!



హైదరాబాద్, జులై 15: తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యేవారికి ఉచిత కోచింగ్ అందించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాత పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు ఉచితంగా సివిల్స్ కోచింగ్ ఇప్పించడంతోపాటుగా అభ్యర్థులకు ప్రతినెలా రూ. 5 వేలు అందించనుంది. అలాగే లైబ్రరి వసతి కూడా కల్పించనుంది. మరి దీనికి ఎవరు అర్హులు..? ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుంది..? పూర్తి సమాచారం ఇక్కడ చూడండి. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రం.. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్– 2027 కు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం హైదరాబాద్ లో ఉచిత కోచింగ్ కార్యక్రమం నిర్వహించనుంది. అభ్యర్థులకు కోచింగ్ సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ లో నిర్వహించనున్నారు. ఈ మేరకు 2026 ఆగస్టు 24 నుంచి 2027 మే వరకు కోచింగ్ అందించనున్నారు. ఇక అభ్యర్థులు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 150 మందికి ఈ కోచింగ్ ను అందించనున్నారు. రాత పరీక్ష ద్వారా 100 మందిని అలాగే ఇదివరకే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన 50 మందికి అవకాశం కల్పించనున్నారు. ఇక అర్హతలు చూస్తే.. తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తి అయి ఉండాలి. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం చూస్తే గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1.50 లక్షలలోపు.. అలాగే పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షల లోపు ఉండాలి. అలాగే ప్రస్తుతం ఏ ఉద్యోగం కానీ, ఇతర విద్యా కోర్సులు అభ్యసించడం కానీ చేయకూడదు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జూలై 15, 2026 న కానుంది.

### ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్ స్టోన్‌గా

# అమెజాన్ డేటా సెంటర్

: సీఎం రేవంత్



హైదరాబాద్, జులై 15: ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు.

### మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో

# మంత్రి సీతక్క కీలక సమీక్ష



హైదరాబాద్, జులై 15: మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క ఈరోజు(బుధవారం) సచివాలయంలో కీలక సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. టేక్ హోమ్ రేషన్ పంపిణీలో వేగం పెంచాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, 3 నుంచి 6 ఏళ్ల చిన్నారుల హాజరును పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు.

# రేపటి నుంచే బోనాలు..

## వారికి పోలీసులు కీలక వార్నింగ్..



హైదరాబాద్, జులై 15: తెలంగాణలో బోనాల పండగకు వేళ అయింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండగ నిలుస్తూ వస్తోంది. రేపటినుంచి అంటే జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు బోనాల పండగ ఘనంగా జరగనుంది. హైదరాబాద్– సికింద్రాబాద్ జంట నగరాల్లో బోనాల ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో లక్షలాది మంది భక్తులు ఆలయాలకు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అధికారులను ఆదేశించారు. ఈ పండుగను భక్తులు అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకొనేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. గోల్కొండ, బల్కంపేట, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ తదితర ఆలయాల్లో జరిగే బోనాల ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లపై తాజాగా వీసీ సజ్జనార్ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న భద్రతా చర్యలను ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో మాట్లాడుతూ.. గోల్కొండ బోనాలతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో భాగంగా రాబోయే 15 రోజులు అత్యంత కీలకమని గుర్తు చేశారు. ఆయా ఆలయాల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పండగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టాస్క్ ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్డ్ రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్‌తో పాటు స్థానిక పోలీసులను భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు భక్తులకు అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా ఆలయాల పరిసరాల్లో పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ తెలిపారు.

### విజయ్ కు ప్రధాని మోడీ గుడ్ న్యూస్..!

# ఉత్తర్వులు జారీ..!



తమిళనాడు : ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించి సీఎంగా బాధ్యతలు చేపట్టిన జోసఫ్ విజయ్ ఇప్పుడు కేంద్రంతో సత్సంబంధాలు నెరిపేందుకు ప్రయత్నిస్తున్నారు. మాజీ సీఎం స్టాలిన్ హయాంలో ప్రధాని మోడీతో నిత్యం వాడీవేడీ విమర్శలు, ప్రతివిమర్శలు ఉండేవి. కానీ విజయ్ మాత్రం ఓవైపు బీజేపీని విమర్శిస్తూనే, కేంద్రాన్ని సమర్థిస్తూ లౌక్యంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇదే క్రమంలో తాజాగా ప్రధాని మోడీని ఢిల్లీ వెళ్లి కలిసిన విజయ్.. ఓ కీలక విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో ఎన్నికల సమయంలో ప్రధాన కార్యదర్శిని మార్చిన ఎన్నికల సంఘం.. కొత్త సీఎస్ గా ఎం సాయి కుమార్ ను నియమించింది. ఆయన పదవీకాలం త్వరలో ముగుస్తోంది. దీంతో ప్రధాని మోడీని సీఎస్ పదవీకాలం పొడిగించాలని విజయ్ కోరారు. ఈ మేరకు తాజాగా ఓ లేఖ కూడా రాశారు. దీనిపై స్పందించిన కేంద్రం.. ఇవాళ సీఎస్ గా సాయి కుమార్ పదవీకాలం మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. 1990 తమిళనాడు బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన సాయికుమార్ పదవీకాలం ఆగస్టు 31తో ముగుస్తున్న చేసింది.

## 'మీ అంతం చూసేంతవరకూ నేను బతికే ఉంటా'..

### బీజేపీపై మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు..



బెంగాల్: రాజకీయాలు రోజురోజుకూ రసవత్తరంగా మారుతున్నాయి. బెంగాల్ లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా ఎమ్మెల్యే మదన్ మిత్ర కూడా రెబల్స్ క్యాంప్ లో చేరడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు తృణమూల్ ఎంపీ, మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కారణంగానే తృణమూల్ పార్టీలో రెబల్స్ పెరిగారని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా మమతా బెనర్జీ స్పందించారు. ఈ వ్యాఖ్యలను ఖండించారు. బీజేపీ కారణంగానే తమ నాయకులు పార్టీని వీడారని మండిపడ్డారు. మదన్ మిత్రా పార్టీని వీడిన కొద్ది సేపటికే మమతా బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేయడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మేరకు పార్టీ మారిన ద్రోహుల తరపున ప్రజలకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు మమతా బెనర్జీ స్పష్టం చేశారు. తాను కానీ.. తన కుటుంబం కానీ పదవుల కోసం ఎప్పుడూ పాకులాడలేదని తెలిపారు. నా ప్రత్యర్థులు(బీజేపీ) నాకు హార్ట్ ఎటాక్ రావాలని కోరుకుంటున్నారు. కానీ నేను మీ అంతం చూసేంతవరకూ బతికే ఉంటాను అని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ టీఎంసీ ఎమ్మెల్యే మదన్ మిత్ర కూడా బుధవారం రెబల్స్ క్యాంప్ లో చేరడంపై దీదీ మాట్లాడుతూ వెళ్లాలనుకునేవారు వెళ్లొచ్చు అని పేర్కొన్నారు. టీఎంసీ ఎమ్మెల్యే మదన్ మిత్రా తాజాగా మమతా బెనర్జీ శిబిరాన్ని వీడి రెబల్ క్యాంప్ నకు లో చేరారు.

## మా అధీనంలోనే హార్మూజ్..

### నౌకలు దాటాలంటే 20 శాతం ఫీజు కట్టాల్సిందే..



అమెరికా: ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ఇరాన్‌పై దాడులు ప్రారంభించింది మొదలు.. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. ఈ దాడులకు ప్రతిస్పందనగా అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జల సంధిని ఇరాన్ మూసివేసింది. దీంతో అంతర్జాతీయంగా చమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత నెలలో ఒప్పందం కుదిరినప్పటికీ అది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. ఈ క్రమంలో హార్మూజ్ జల సంధిని తాము స్వాధీనం చేసుకుంటున్నట్టు ట్రంప్ ప్రకటించారు. అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జల సంధి మూతపడింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. హార్మూజ్‌ను తమ అధీనంలోకి తీసుకుంటామని, సరకు రవాణా నౌకలకు 20 శాతం ఫీజు వసూలు చేస్తాం ప్రకటించారు. అయితే, ఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే అమెరికా తమపై సైనిక దాడుల కారణంగా తాము ఈ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటించడం గమనార్హం. సోమవారం ఫాక్స్ అండ్ ఫ్రెండ్స్ కార్యక్రమంలోఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. 'మేము హార్మూజ్ జల సంధిని స్వాధీనం చేసుకుంటాం.. వారి వద్ద (ఇరాన్) ఇప్పుడు అన్నారు.

# రైతన్నకు భరోసా..

## కృష్ణమ్మకు జల హారతి వేళ సీఎం ఏమన్నారంటే



అమరావతి: రాష్ట్ర సాగునీటి రంగానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును వచ్చే 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం పూర్తయితే గ్రావిటీ ద్వారానే నేరుగా నీరు అందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా–గోదావరి నదుల పవిత్ర సంగమ ప్రాంతమైన ఇబ్రహీంపట్నం వద్ద బుధవారం జరిగిన ప్రముఖ ఇంజనీర్ డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సభలో కేఎల్ రావు కుమారుడు కేఎల్ విజయరావుతో పాటు మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ.. సాగునీటి రంగానికి మహోన్నత సేవలు అందించిన కేఎల్ రావు స్ఫూర్తిని ప్రతీ గ్రామానికీ తీసుకెళ్లేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. "విజయవాడ గడ్డపై పుట్టి, ఎంపీగా గెలిచి.. ముగ్గురు ప్రధానుల వద్ద కేంద్రమంత్రిగా పనిచేసిన ఘనత కేఎల్ రావుది. శ్రీశైలం, నాగార్జున సాగర్, హీరాకుడ్, కోసీ లాంటి ప్రతిష్టాత్మక డ్యామ్‌ల నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేనిది. ఐక్యరాజ్యసమితి తరపున అంతర్జాతీయ జల నిపుణుడిగా ఈజిప్ట్, సూడాన్ వంటి దేశాలకూ ఆయన సేవలందించారు. బ్రిటీష్ కాలంలో సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం బ్యారేజీ, కృష్ణా బ్యారేజీలు నిర్మిస్తే.. స్వతంత్ర భారతంలో వాటిని ఆధునీకరించి తెలుగు నేలను సస్యశ్యామలం చేసింది కేఎల్ రావు గారే. వారి తర్వాత ఎన్టీఆర్ సాగునీటి రంగాన్ని ఎంతగానో తీర్చిదిద్దారు. వీరంతా నాకు నిత్య స్ఫూర్తిప్రదాతలు" అని సీఎం కొనియాడారు.

మెదక్ టుడే
గురువారం, 16 జూలై 2026

# జూలై 18న 'యువ సంగ్రామ సదస్సు'

**-- పటాన్‌చెరు నుండి 5 వేల మంది తరలివెళ్తారు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్‌చెరు, జూలై 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈ నెల 18న హైదరాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'యువ సంగ్రామ సదస్సు' నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు పటాన్‌చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెల్లడించారు. బుధవారం పటాన్‌చెరు లోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను పంచుకున్నారు.

**కాంగ్రెస్ మోసపూరిత వైఖరిపై నిరసన**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరూర్ నగర్ వేదికగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'నిరుద్యోగ డిక్లరేషన్' కేవలం మోసపూరితమైనదని తేలిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా, ఒక్క ఉద్యోగ ప్రకటన కూడా సమర్థవంతంగా జారీ చేయలేదు. నిరుద్యోగ యువత, రైతులు, మహిళలను నమ్మించి గొంతు కోశారు" అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించడంలోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఈ యువ సంగ్రామ సదస్సు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని ఆయన స్పష్టం చేశారు.

**ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన**
కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, ఓటర్ నమోదుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన ప్రతి ఒక్కరినీ కలిసి, వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఓటర్ నమోదులో మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా శాపురం నర్సింహా రెడ్డి

**- 5,000 ఆర్థిక సాయం అందజేత**



**పటాన్‌చెరు, జూలై 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామానికి చెందిన గుంటి అంతయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాపురం నర్సింహా రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, తన సొంత నిధుల నుంచి ?5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా శాపురం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. "ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆపదలో ఉన్న కుటుంబాలకు మనవంతు సహాయం అందించడం మానవత్వానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన, భవిష్యత్తులో కూడా పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్, భానూర్ గ్రామాల్లో వైద్య శాఖ మెరుపు దాడులు: పలు ఆసుపత్రులు, క్లినిక్‌ల సీజ్!










**పటాన్‌చెరు, జూలై 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చేపట్టిన ఆకస్మిక తనిఖీలతో పటాన్చెరు మండలంలోని ప్రైవేట్ వైద్య సంస్థల్లో కలకలం రేగింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ కె. లలితా దేవి ఆధ్వర్యంలో ఇస్నాపూర్, భానూర్ గ్రామాల్లోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లపై నిర్వహించిన దాడుల్లో నిబంధనలు పాటించని వాటిని అధికారులు సీజ్ చేశారు. నిబంధనల ఉల్లంఘన: ఆసుపత్రులు, క్లినిక్‌ల మూసివేతతనిఖీల్లో భాగంగా అధికారులు చేపట్టిన చర్యలు ఇవే:స్కానింగ్ కేంద్రం సీజ్: ఇస్నాపూర్ గ్రామంలోని 'వి కేర్ మీనాక్షి' ఆసుపత్రిలో గర్భిణీలకు సంబంధించిన 'ఎఫ్-ఫారం' రికార్డులను సక్రమంగా నిర్వహించనందుకు, ఆ ఆసుపత్రిలోని స్కానింగ్ గదిని అధికారులు సీజ్ చేశారు. క్లినిక్‌లపై కొరడా: అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇస్నాపూర్ గ్రామానికి చెందిన రెండు గ్రామీణ వైద్యుల (ఆర్.ఎమ్.పి) క్లినిక్‌లను సీజ్ చేసి, వారిపై చట్టపరమైన చర్యల కోసం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భానూర్ లోనూ తనిఖీలు: నిబంధనలు ఉల్లంఘించిన భానూర్ గ్రామంలోని 'సన్ షూర్ క్లినిక్' మరియు 'అపోలో డయాగ్నస్టిక్స్' కేంద్రాలను అధికారులు సీజ్ చేశారు. జరిమానా: 'యోగి రాజ్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్' క్లినిక్‌లో లోపాలు గుర్తించడంతో నోటీసులు జారీ చేసి, జరిమానా విధించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే: డాక్టర్ లలితా దేవిఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. లలితా దేవి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఏ ఆసుపత్రిని లేదా క్లినిక్‌ను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, లేనిపక్షంలో ఇలాగే కఠిన చర్యలు తీసుకుంటూ సీజ్ చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీలలో కార్యక్రమ అధికారి డాక్టర్ దీప్తి, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చేగుంట శ్రీ మహంకాళి బోనాల ఉత్సవాలకు ఉప సర్పంచ్ రఫీ బారి విరాళం



**చేగుంట జులై 15 మెదక్ టుడే** చేగుంట మండలం చేగుంట శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల వచ్చే నెల 9వ తేదీన మొదలవుతున్న సందర్భంగా చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ 1,50,000( ఒక లక్ష యాభై వేల రూపాయలు) తన వంతుగా విరాళం ఇచ్చారు. డబ్బులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగినది వారు మాట్లాడుతూ ఆ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి, మంచిగా వర్షాలు పడాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆ దేవత కరుణించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# బి.డి.ల్ భానూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ.. సిబ్బంది పనితీరుపై ప్రశంసలు

**పటాన్‌చెరు, జూలై 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ (ఐపీఎస్), ఈరోజు బి.డి.ల్ భానూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలోని పరిసరాలు, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

**మొక్కలు నాటిన ఎస్పీ:**
పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పటాన్ చెర్వు డీఎస్పీతో కలిసి స్టేషన్ ప్రాంగణంలో మొక్కను నాటారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్ నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేస్తూ, వాటిని నిరంతరం సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**దర్యాప్తులో నాణ్యత ముఖ్యం:**
స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్పీ, ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, మిస్సింగ్ కేసుల పరిష్కారానికి ఒక ప్రత్యేక 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేసుకోవాలన్నారు. బాధితులకు అండగా నిలవాలని,కేసులదర్యాప్తు నిష్పక్షపాతంగా ఉండాలని స్పష్టం చేశారు.

**ట్రాఫిక్, క్రైమ్ కంట్రోల్‌పై దిశానిర్దేశం:**
హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటం వల్ల పెరిగే ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు తరచూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహించాలని సూచించారు. పరిశ్రమలు అధికంగా ఉన్నందున వలస కార్మికుల కదలికలపై నిఘా ఉంచాలని, ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశం ఉన్న 'బ్లాక్ స్పాట్ల'లో పగలు-రాత్రి బీట్ విధులు కఠినతరం చేయాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

**సాంకేతికతపై పట్టు సాధించాలి:**
మారుతున్న కాలానికి అనుగుణంగా సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్-కాప్, సైబర్ క్రైమ్ పోర్టల్, ఈ-సాక్ష్య వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై సిబ్బంది పూర్తిస్థాయి పట్టు సాధించాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా బాధ్యతలు అప్పగించాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. వ్యక్తిగత





లేదా విధి నిర్వహణలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని సిబ్బందికి భరోసా ఇచ్చారు. చివరగా, పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ పట్ల ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేస్తూ.. సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెర్వు డీఎస్పీ ప్రభాకర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ) విజయ్ కృష్ణ, ఎస్ఐ నాగలక్ష్మి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు పెంపు - ఎన్నికల సంఘం ప్రకటన



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు పది రోజులు పొడిగించారు. ఈ నెల 24న పూర్తి కావల్సిన ఎన్యుమరేషన్ ప్రక్రియను ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది. ముసాయిదా జాబితా ఆగస్టు 10న పబ్లిష్ కానుంది. ఆ రోజు నుంచి సెప్టెంబరు 9 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబరు 8వ తేదీ వరకు అభ్యంతరాలను పరిశీలించి అదే నెల 12న తుది జాబితాను ప్రకటిస్తారు. ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ దాదాపు పూర్తయినప్పటికీ, ఓటర్లు వాటిని నింపి ఇవ్వాల్సి ఉంది. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ దాదాపు సగమే పూర్తయింది. రాష్ట్రంలో ఎస్ఐఆర్ షెడ్యూలును కేంద్ర ఎన్నికల కమిషన్ సవరించింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వినతి మేరకు పది రోజులు పొడిగించింది. గత నెల 25 నుంచి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. పాత షెడ్యూలు ప్రకారం ఈనెల 24వరకు ఎన్యుమరేషన్ ప్రక్రియ జరగాల్సి ఉంది. రాష్ట్రంలో 3 కోట్ల 38 లక్షల 26 వేల 448 మంది ఓటర్లందరికీ ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.99శాతం పూర్తయింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఇంకా కొన్ని ఫారాలు ఇవ్వాల్సి ఉండగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రమంతటా ఫారాల పంపిణీ పూర్తయిందని సీఈవో కార్యాలయం వెల్లడించింది. అయితే ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలు నింపి తిరిగి ఇచ్చే ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 55 శాతం ఓటర్లే ఫారాలు నింపి ఇచ్చారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు వెనకబడి ఉన్నాయి.
అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల : ఓటర్లకు 2002 జాబితాలో పేర్లు వెదకడం కష్టంగా ఉండటం బీఎల్ఓలు అందుబాటులో లేకపోవడం వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ గడువు పొడిగించాలని ఓటర్లతో పాటు రాజకీయ పార్టీలు కోరాయి. క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తూ ఎస్ఐఆర్ గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి లేఖ రాశారు. కొత్త షెడ్యూలు ప్రకారం ఎన్యుమరేషన్ ప్రక్రియ ఆగస్టు 3వ తేదీ వరకు జరగనుంది. ఆగస్టు 3వరకు ఎన్యుమరేషన్ ఫారాలన్నీ నింపి బీఎల్ఓలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఎన్యుమరేషన్ ఫారం నింపి ఇవ్వక పోతే ముసాయిదా జాబితాలో ఓటు ఉండదని ఈసీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఆగస్టు 10 వతేదీన డ్రాఫ్ట్ జాబితాను ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది. ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా ఎలాంటి అభ్యంతరాలున్నా ఆగస్టు 10 నుంచి సెప్టెంబరు 9 వరకు సమర్పించవచ్చు. ఓటర్ల అభ్యంతరాలు, క్లెయిమ్‌లను ఆగస్టు 10 నుంచి అక్టోబరు 8 వరకు పరిశీలించి, పరిష్కరిస్తారు. ప్రక్రియ అంతా పూర్తి చేసి అక్టోబరు 12న తుది ఓటరు జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుంది.

## ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్లో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను ప్రత్యేకంగా పరివేక్షించిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి:** ఎస్.ఐ.ఆర్ (SIR) ప్రక్రియలో ఈరోజు శేర్లింగంపల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు షంషిగూడా డివిజన్ల పరిధిలోని పలు బూత్‌లలో విస్తృతంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న SIR ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలిస్తూ సంబంధిత బీ.ఎల్.ఓ లతో ప్రజలకు పంపిణీ చేసిన ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌ల గురించి,తిరిగి అందిన ఫారమ్‌ల వివరాలు,ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సమాచారాన్ని తెలుసుకుంటూ,మొత్తం ప్రక్రియను పారదర్శకంగా పర్యవేక్షించి. .అలాగే,ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా నిర్లక్ష్యానికి గురికాకుండా, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఎ.స్ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌ను నింపి సంబంధిత బీ.ఎల్.ఓ కు అందించాలని ప్రజలకు మరియు అధికారులను కోరిన బీ.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు..

## సానుకూలంగా స్పందించి పరిష్కరించండి



**కుత్బుల్లాపూర్, :** కులగణనలో ప్రతి కులానికి "యూనిక్ నేషనల్ కాస్ట్ కోడ్" అమలు చేయాలని కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. బీసీలకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సమస్యలు, ఓబీసీ రిజర్వేషన్ల అమలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, విద్యా అవకాశాల పెంపు తదితర అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థాపకులు చామకూర రాజు, రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్, బీసీ సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం, వెంకట్రామయ్య , బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ గంగపుత్ర వివిధ బీసీ సంఘాల నాయకులు, బీసీ జేఏసీ ప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ సీసీఐ ను పునఃప్రారంభించండి

**- కేంద్ర మంత్రి ని కలిసిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం**



**హైదరాబాద్, :** ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పరిశ్రమను తక్షణమే పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రతినిధి బృందం బుధవారం ఢిల్లీ లో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్నల ఆధ్వర్యంలోని సీసీఐ సాధన కమిటీ కేంద్ర మంత్రి కుమారస్వామిని కలిసి పరిశ్రమ పునరుద్ధరణకు సంబంధించి ఒక వినతిపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా యువనేత కేటీఆర్ మంత్రి కుమార స్వామి కి పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఆదిలాబాద్ ప్రాంత ప్రజల దశాబ్దాల డిమాండ్ అయిన సీసీఐ పునఃప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని మంత్రి కుమార స్వామి కి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ని కలిసిన ప్రతినిధి బృందం లో పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

## హాలో కార్మిక... చలో బాచుపల్లి.



**కుత్బుల్లాపూర్, :** కనీస వేతనాల జీవో అమలు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు ఐడీఏ బాచుపల్లి బొల్లారం చౌరస్తాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బాచుపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవోను అన్ని పరిశ్రమల్లో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర హక్కులు కల్పించాలని, కార్మికులపై యాజమాన్యాల వేధింపులను అరికట్టాలని అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు పరిశ్రమల్లో కార్మికులు కర్షకులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిఐటియు మండల కమిటీ సభ్యులు పి.స్వామి, నరసింహ, ఎల్లమ్మ, లక్ష్మి, శీను, అంజి, మౌనిక, అలివేలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్టలో వైభవంగా ప్రారంభమైన గుప్త నవరాత్రి ఉత్సవాలు

**- భక్తిసాగరంలో మునిగిన భక్తజనం:**
**కుంకుమార్చన, ప్రవచనాలతో ఆధ్యాత్మిక శోభ**





**అమీన్ పూర్, జూలై 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్ పూర్ సర్కిల్ పరిధిలో బీరంగూడ గుట్టలోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో గుప్త నవరాత్రి (వారాహి) ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**తొలిరోజు విశేష పూజలు**
ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారికి అర్చకులు విశేష కుంకుమార్చన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో ప్రొఫెసర్ డాక్టర్ మహంతయ్య ఆధ్వర్యంలో 'దేవీ భాగవత' పురాణ ప్రవచనం కొనసాగింది. అమ్మవారి మహిమలను, శక్తి స్వరూపాన్ని వివరిస్తూ సాగిన ఈ ప్రవచనాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలకించారు. మరోవైపు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహికంగా లలిత సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి: ఆలయ చైర్మన**
గుప్త నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ తొమ్మిది రోజుల పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి విశేష ఆశీస్సులను పొందాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, అర్చకుడు రవి, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి: నీలం మధు ముదిరాజ్

**- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన నీలం**





**పటాన్‌చెరు, జూలై 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఆపత్కాలంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారిందని, నిరుపేదల ఆరోగ్య భద్రతకు ఈ నిధి ఎంతో భరోసానిస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన అమీన్ పూర్ డివిజన్ అనసుజ(60,000/-), గుమ్మడిదల సీహెచ్ శ్రీనివాస్(47,500/-), ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ సంగన్నగారి మహేష్(60,000/-) చొప్పున లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని కొనియాడారు. సమయానికి వైద్యం అందక, అప్పుల పాలవుతున్న ఎన్నో కుటుంబాలను ప్రభుత్వం ఈ నిధి ద్వారా ఆదుకుంటోందని, నిరుపేదలు అనారోగ్యం బారిన పడినప్పుడు అధైర్యపడకుండా ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చేగుంట మండలంలో ఓటరు జాబితా పరిశీలన

**- ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నేతలు**





**చేగుంట జూలై 15 మెదక్ టుడే న్యూస్**
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమాన్ని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,ఆదేశాల మేరకు చేగుంట మండలంలోని గ్రామాల్లో నిర్వహించారు. ఇందులో భాగంగా దుబ్బాక నియోజకవర్గ బి ఎల్ ఎ కోఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ కలిసి చేగుంట మండలంలోని చేగుంట, వడియారం, ఉల్లి తిమ్మయిపల్లి, గొల్లపల్లి, జేత్రం తండా, అంతసాగర్ గ్రామాల్లోని బి ఎల్ ఓ ల వద్దకు వెళ్లి ఓటరు జాబితా వివరాలను స్వీకరించి, పరిశీలించారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు బి ఎన్ ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, సాయికుమార్ గౌడ్, బి ఎల్ ఏ లు, బి ఎల్ ఓ లు, గ్రామ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, ఎఎ ంసి డైరెక్టర్ మొజామిల్,దొంతి రెడ్డి బాల్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, పాల్గొన్నారు.

# సైబరాబాద్ పరిధిలో పరిశుభ్రత పాటించని రెస్టారెంట్లు



**సైబరాబాద్:** ఊరు, పేరు లేని హోటళ్లతో కలిసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే బంధాలను తెంచుకోవాలంటూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలు జొమాటో, స్విగ్గీలకు స్పష్టం చేసింది. సైబరాబాద్ పరిధిలో తాము సూచించిన నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలంటూ సైబరాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ జి.సృజన ఆ రెండు సంస్థలకు నోటీసు జారీ చేశారు. ఇది రెండో దశ మాత్రమే : సైబరాబాద్‌లోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలు నాణ్యత ప్రమాణాలు అమలు చేయాలనే ఉద్దేశంతో నెల రోజులుగా సీఎంసీ ముమ్మర తనిఖీలు చేస్తోంది. ఆన్‌లైన్ డెలివరీలను నిలిపేస్తే నిర్వాహకులు ఆహార నాణ్యతకు ప్రాధాన్యమిస్తారనే ఉద్దేశంతో కమిషనర్ సృజన మంగళవారం స్విగ్గీ, జొమాటో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అడ్రస్ లేని, పరిశుభ్రత పాటించని, లైసెన్సు లేని హోటళ్లను ఆన్‌లైన్ ప్లాట్?ఫామ్? నుంచి తీసేయాలని ఆమె స్పష్టంగా చెప్పారు. మొదలైన తొలగింపు : జొమాటోలో శ్రీ ద్వారక గ్రాండ్ పేరుతో, స్థానికంగా రెడ్డి క్యాటరింగ్ సర్వీసెస్ పేరుతో చలామణి అవుతున్న కూకట్‌పల్లి బాగ్‌అమీర్ ప్రాంతంలోని హోటల్ వంటగదిలో పిల్లులు సంచరిస్తున్న వీడియో తాజాగా సోషల్? మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికారులు ఆ హోటల్‌ను పరిశీలించారు. గడువు ముగిసిన లైసెన్సుతో, పాడైపోయిన ఆహారపదార్థాలు, ఎలుకలు, బొద్దింకలతో వంట గది భయానకంగా ఉండటాన్ని చూశారు. కిచెన్ దారుణంగా ఉందని నోటీసు ఇచ్చారు. సమాచారాన్ని తెలుసుకున్న జొమాటో ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్ నుంచి ఆ హోటల్ పేరు పూర్తిగా తొలగించింది. పర్యవేక్షణ మీ బాధ్యతే : జీహెచ్‌ఎంసీ, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్సులున్న సంస్థలనే ఆన్‌లైన్‌లో పెట్టాలని ఆయా సంస్థలకు కమిషనర్? సూచించారు. లైసెన్సు గడువు పూర్తికాగానే వాటి పేర్లు ఆన్‌లైన్ నుంచి తొలగించాలని అన్నారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా హోటళ్లకు, వంట గదులకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చే రేటింగ్‌ను సరిచూసుకుంటూ ఆ మేరకు చర్యలు తీసుకోవడం మీ బాధ్యతే అని తెలిపారు. ఆ విషయంలో సీఎంసీతో కలిపి పనిచేసేందుకు ఓ నోడల్ అధికారిని నియమించాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ వేదికపై నమోదయ్యే ప్రతి హోటల్, క్లౌడ్ కిచెన్ అడ్రస్? స్పష్టంగా పేర్కొనాలని చెప్పారు. గూగుల్ లొకేషన్ సైతం ఉండాలన్నారు. ప్రస్తుతం సీఎంసీ పరిధి నుంచి ఎన్ని హోటళ్లు మీ వద్ద నమోదయ్యాయో జాబితా ఇవ్వాలని, వారం రోజుల్లో ఫిర్యాదులపై రిపోర్టు సమర్పించాలని కమిషనర్ ఆయా సంస్థల ప్రతినిధులకు స్పష్టం చేశారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో సీపీ సజ్జనార్ హెచ్?ఫాస్ట్?ను క్రియేట్ చేశారు. హెచ్ ఫాస్ట్ పేరిట ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కల్తీ పదార్థాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కల్తీ లేని స్వచ్ఛమైన ఆహారం పొందడం ప్రతి పౌరుడి హక్కు అని టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. ఆ హక్కును కాపాడుతూ భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా హెచ్-ఫాస్ట్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. వంద రోజుల్లో హైదరాబాద్ నగర వ్యాప్తంగా వివిధ జోన్ల పరిధిలో 185 కేసులు నమోదు చేసి, సుమారు 121.87 టన్నుల ప్రమాదకరమైన కల్తీ ఆహార పదార్థాలను గుర్తించి కేసులు నమోదు చేసింది.

మెదక్ టుడే దిన పత్రిక
గురువారం, 16 జూలై 2026

# ఎస్ఐఆర్-2026 ఓటరు జాబితా భవిష్యత్తులోనూ కీలకమే - తర్వాత చూద్దాం అనుకుంటే ఇబ్బందులే

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతోంది. జులై 24వ తేదీ వరకు ఎన్యూమరేషన్ పత్రాన్ని సంబంధిత బీఎల్?వోలకు ఇవ్వాలని ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్యూమరేషన్ పత్రం నింపడంలో అలసత్వం, తర్వాత చూసుకోవచ్చులే అని లైట్ తీసుకుంటే మాత్రం భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఎస్ఐఆర్-2026 ఓటర్ల జాబితా రాబోయే రోజుల్లో మరింత కీలకంగా మారనుంది. కొత్త ఓటరుగా నమోదుకు, భవిష్యత్తులో నిర్వహించే ఎస్ఐఆర్‌కు ఈ జాబితానే ప్రాతిపదికగా తీసుకుంటారని అధికారులు చెబుతున్నారు. 2002లో ఎస్ఐఆర్ పేరు లేకుంటే ఇబ్బందులే : ప్రస్తుతం జరుగుతున్న సవరణ ప్రక్రియలో ఎస్ఐఆర్-2002 జాబితాతో వివరాలను లింక్ చేస్తున్నారు. అప్పటి జాబితాలో తమ పేర్లు, తల్లిదండ్రుల పేర్లు లేకపోవడంతో పత్రాలు నింపడంలో పలువురికి ఇక్కట్లు తప్పడం లేదు. ఈ వివరాలు లేకుండా ఎన్యూమరేషన్ ఫారాలను నింపితే తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన గుర్తింపు కార్డుల్లో ఒకటి ఉంటుంది. ఎస్ఐఆర్-2002లో ఈ



కార్యక్రమంపై అప్పట్లో ఓటర్లకు పెద్దగా అవగాహన లేదు. దీంతో చాలా మంది 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ఇప్పుడు వారి పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. భవిష్యత్తు తరాలు ఓటరు గుర్తింపు కార్డు కోసం అవస్థలు పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఎస్ఐఆర్-2026లో పేరు ఉండేలా చూసుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచిస్తున్నారు. కొత్త ఓటరు నమోదుకు ఎస్ఐఆర్‌తో లింక్ : సాధారణంగా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలంటే ఫారం-6 నింపి ప్రస్తుతం నివసిస్తున్న అడ్రస్, ఏదైనా గుర్తింపు కార్డు ధ్రువపత్రాలను సమర్పించాలి. రాష్ట్రంలో ప్రస్తుతం సర్ ప్రక్రియ కొనసాగుతుండటంతో కొత్త ఓటరు నమోదుకూ ఎస్ఐఆర్‌తో లింక్ పెట్టారు. ఫారం-6 నింపడంతోపాటు ఎస్ఐ ఆర్-2002తో కూడిన వివరాలతో డిక్లరేషన్ పత్రాన్ని సంబంధిత వ్యక్తులు అందించాల్సి ఉంటుంది. ఈ డిక్లరేషన్ పత్రంలో ప్రస్తుతం ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపిన విధంగానే తల్లిదండ్రులు, తాత, నానమ్మ పేర్లలో ఒకరి వివరాలను పూరించాల్సి ఉంటుంది. భవిష్యత్తులోనూ కొత్త ఓటర్ల నమోదుకు ఇదే పద్ధతిని అమలుచేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వేరే రాష్ట్రంలోని ఓటర్ల జాబితాలో పేరు నమోదై ఉండి, ప్రస్తుతం తెలంగాణలో ఉద్యోగాలు, వ్యాపారం చేస్తూ నివాసం ఉంటున్నవారు చాలా మంది ఉన్నారు. వేరే రాష్ట్రంలో ఓటర్లుగా ఉండి చిరునామా మార్పులో భాగంగా ఫారం-8 నింపితే దాంతోపాటు ఎస్ఐఆర్ వివరాలతో కూడిన డిక్లరేషన్ ఫారాన్ని కూడా అందించాల్సి ఉంటుంది. అలా చేస్తేనే ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఓటు బదిలీ అవుతుందని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు. ఇంకా పది రోజులు మాత్రమే మిగిలి ఉంది : రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ఎన్యూమరేషన్ పత్రాన్ని సమర్పించి ఓటు హక్కును కాపాడుకోవాలని ఓటర్లకు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీకి ఇంకా కేవలం పది రోజుల గడువు మాత్రమే ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారని, మంగళవారం సాయంత్రం నాటికి 1,66,70,610 (49.28 శాతం) మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకుని వివరాలను నమోదు చేసి తిరిగి బీఎల్‌వోలకు సమర్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ు 3,38,21,554(99.99 శాతం) మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను అందించినట్లు తెలిపారు. ఇంకా ఇప్పటివరకు ఎన్యూమరేషన్? అప్లికేషన్లను బీఎల్?వోలకు అందించనివారు ఉంటే వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క కీలక సమీక్ష



హైదరాబాద్, జులై 15: మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క (బుధవారం) సచివాలయంలో కీలక సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. టేక్ హోమ్ రేషన్ పంపిణీలో వేగం పెంచాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, 3 నుంచి 6 ఏళ్ల చిన్నారుల హాజరును పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. పలు పథకాల కింద బడ్జెట్ విడుదల, వ్యయంపై జిల్లాల వారీగా పనితీరును పరిశీలించారు. అంగన్వాడీ 'తొలిముద్ద' కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని అధికాం ులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బీఎల్ఓలకు అందించాలి



భూదాన్ పోచంపల్లి, జూలై 15 : ఎన్యూమరేషన్ ఫారాన్ని ప్రతి ఓటరు పూరించి పూర్తి వివరాలతో బీఎల్ఓలకు సమర్పించాలని, లేనిచో ఓటు రద్దు అవుతుందని భూదాన్ పోచంపల్లి మండల తాసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం భూదాన్ పోచంపల్లిలో ఆయన మాట్లాడుతూ. మరణించినా, శాశ్వతంగా వేరే ప్రాంతానికి మారినా, పెళ్లిళ్లు అయినా వ్యక్తుల వివరాలు బీఎల్ఓలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి అర్హులైన ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యానికి తావు లేకుండా నమోదు చేసి నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలన్నారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, బీఎల్ఓలకు అందరూ సహకరించాలని కోరారు.

# మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హౌస్ అరెస్ట్.. నిర్బంధంలోనే నిరాహార దీక్ష ప్రారంభం!


బాల్కొండ: నియోజక వర్గంలో నిలిచిపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రతిపాదించిన నిరవధిక నిరాహార దీక్షను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీ వ్యూహాన్ని అమలు చేసింది. బుధవారం తెల్లవారుజాము నుంచే నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులను, ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం చేయడంతో పాటు అర్ధరాత్రి వేళల్లో అరెస్టులు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలోనే వేల్పూర్‌లోని వేముల ప్రశాంత్ రెడ్డి నివాసాన్ని భారీగా పోలీసు బలగాలు ముట్టడించి, ఆయనను ఇల్లు దాటకుండా హౌస్ అరెస్ట్ చేశాయి. భీమ్‌గల్ అభివృద్ధి కోసమే పోరు..భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ మండిపడుతోంది.




భీమ్‌గల్‌లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడం, ఆర్టీసీ డిపో పునరుద్ధరణ, కూరగాయలు, మాంసం మార్కెట్ నిర్మాణం, సీసీ రోడ్ల పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్షను ప్లాన్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాజెక్టులు అత్యధిక శాతం పూర్తయ్యాయని, అయితే ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ వీటికి నిధులు నిలిపి వేసిందని వేముల ఆరోపించారు. భీమ్‌గల్‌లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని సైతం పోలీసులు అర్ధరాత్రి పూట ధ్వంసం చేయడంపై గులాబీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.దీక్ష ప్రారంభించడానికి ముందు ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పోలీసుల అణచివేత చర్యలతో ప్రజా సమస్యలపై తన పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. హౌస్ అరెస్ట్ చేసినప్పటికీ ప్రజల కోసం తన నివాసంలోనే ఒక రోజు దీక్షను కొనసాగిస్తానని భీష్మించారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ పనుల పూర్తికి నిర్దిష్ట టైమ్‌లైన్ పెట్టాలని డిమాండ్ చేశారు.పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన సీదిరి అప్పలరాజు తనయుడు.. గౌతు శిరీష రియాక్షన్అరెస్టులతో ఆపలేరు: హరీష్ రావుమరోవైపు ఈ పోలీసు చర్యను బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత టి. హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతియుత ప్రజాస్వామ్య నిరసనలను సైతం సహించలేకపోతోందని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి.. ప్రతిపక్షాలపై ఇలాంటి అణచివేత చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. తక్షణమే అప్రజాస్వామిక ఆంక్షలను ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు.

# కొడంగల్ ఎన్నిక రద్దు చేయాలి రేవంత్ రెడ్డిని జైలుకు పంపాలి

కొడంగల్ :కొడంగల్ ఎన్నిక రద్దు చేయాలి. రేవంత్ రెడ్డిని ఏడాది పాటు జైలుకు పంపాలని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ వెంటనే కేసులు నమోదు చేయాలి. మీనాక్షి నటరాజన్‌కు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయమా..? సాధారణ పౌరులు తప్పు చేస్తే ఒక న్యాయం, అధికారులు, నాయకులు తప్పు చేస్తే వారికి ఒక న్యాయమా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే ఎలక్టోరల్ మాల్ ప్రాక్టిస్ కి పాల్పడ్డారన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి రెండు ఓట్ల కథ. .రేవంత్ రెడ్డికి వంగూరు మండలం సొంత ఊరు కొండారెడ్డి పల్లెలో ఒక ఓటు, కొడంగల్‌లో మరో ఓటు ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గత ఎన్నికల్లో కుటుంబ సమేతంగా కొడంగల్‌లో ఓటు వేశారు. రెప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం, సెక్షన్ 17 ప్రకారం ఎవరికి రెండు నియోజకవర్గాల్లో ఓటు ఉండకూడదు. సెక్షన్ 18 ప్రకారం వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో రెండు ఓట్లు ఉండొద్దు. ఇలాంటి తప్పులు ఎవరైనా చేస్తే సెక్షన్ 31 ప్రకారం విచారణ




జరపాలి. నేరం రుజువైతే ఒక ఏడాది జైలు. జరిమానా లేదా రెండు విధించవచ్చన్నారు. రేవంత్ రెడ్డికి కొడంగల్‌లో, కొండారెడ్డి పల్లిలో రెండు చోట్ల ఓటు ఉంది. ుజూ0274035. ఇదే ఎపిక్ నెంబర్‌తో ఉంది. సీరియల్ నెం 974 కొడంగల్, సీరియల్ నెం 601 కొండారెడ్డి పల్లిముఖ్యమంత్రి హోదాలో వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్నారు. రేవంత్ రెడ్డి 31 సెక్షన్ ప్రకారం నేరస్థుడే.ఫాక్ట్ చెక్ అనే సంస్థ ఎలక్షన్ కమిషన్ స్థానంలో వివరణ ఇస్తుంది.అసలు ఫాక్ట్ చెక్ సంస్థ ఎక్కడిది..? ఎందుకు అలా ఎన్నికల కమిషన్ కాకుండా ఫాక్ట్ చెక్ అనే సంస్థ సీఎం ఆఫీస్ నుండి స్పందించింది..?తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆర్టికల్ 324 ప్రకారం, పీపుల్స్ రిప్రెజెంటేషన్ యాక్ట్ ప్రకారం వెంటనే కేసు నమోదు చేయాలి. అయితే ఎన్నికల కమిషన్ కాకుండా, ఫాక్ట్ చెక్ సంస్థ నుండి వివరణ ఇచ్చారు. తర్వాత రాత్రికి రాత్రే ఆ పోస్ట్ డిలీట్ చేశారు. ఫాక్ట్ చెక్ సంస్థపై కేకమిషన్ కాకుండా, ఫాక్ట్ చెక్ సంస్థ నుండి సు నమోదు చేయాలన్నారు.ఓటు తొలిగించాలని రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారా..?నిన్న సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నాగర్ కర్నూల్ కలెక్టర్ రేవంత్ రెడ్డికి ఎలాంటి ఓటు లేదని చెప్పారు. కానీ ఇప్పటికీ ఓటు ఉంది. 2023లో కొడంగల్‌లో అఫిడవిట్ లో కొడంగల్ ఓటరునే అని చెప్పారు. మరి కొండారెడ్డి పల్లి ఓటు ఏమైంది..? కొండారెడ్డి పల్లెలో ఓటు హక్కు ఎపుడు తొలగించారు..? రేవంత్ రెడ్డి సంతకం చేశారా..? ఓటు తొలగించే ముందు రేవంత్ రెడ్డికి నోటీసు ఇచ్చారా..? ఫారం 8 ప్రకారం, కొండారెడ్డి పల్లిలో ఓటు తొలిగించాలని రేవంత్ రెడ్డి ద చేసుకున్నారా..? ఫారం- 7 ఆధారంగా ఓటు ఎపుడు తొలగించారో జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలన్నారు.రేవంత్ రెడ్డి ఫారం 7 మీద సంతకం చేయకుండా ఎలా ఓటు తొలగిస్తారు..? లేదంటే.. జిల్లా కలెక్టర్ కూడా బీఎన్ఎస్ ప్రకారం విలువైన ఆధారాన్ని నాశనం చేసిన నేరం కింద నేరస్థులవుతారన్నారు. తెలంగాణలో ఎన్నికల కమీషన్ నడిపేది ఎవరు..? రేవంత్ రెడ్డి.. ? సుదర్శన్ రెడ్డా..? అనే దానిపై సుదర్శన్ రెడ్డి ు ‌మాధానం చెప్పాలి. సుదర్శన్ రెడ్డి బదులు, సీఎం ఆఫీస్ నుండి ఫాక్ట్ చెక్ ఎందుకు స్పంది ంచింది..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.. ఇలా అయితే మళ్లీ గెలవలేం



హైదరాబాద్ : ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం చాలా కష్టమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు, కీలక నేతలతో జరిగిన ముఖాముఖిలో మీనాక్షి నటరాజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాల ప్రభావం ప్రజల్లో లేదని.. ప్రచారంలో వెనుకబడ్డామని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాదు సోషల్ మీడియాలో కాంగ్రెస్ బల హీనంగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాపై తీవ్రంగా పోరాడాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి, స్థానిక నాయకుల పరస్పర ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఆరా తీశారు. చిన్న విషయాలపై గొడవపడితే మళ్లీ గెలవలేమంటూ వివాదాస్పద నేతలు కొండా సురేఖ, కడియం, శివ చరణ్ రెడ్డి తదితరులకు క్లాస్ తీసుకున్నారు. నామినేటెడ్ పోస్టులపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డిలతో ప్రత్యేక చర్చలు చేస్తామన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్యూమరేషన్‌ను సీరియస్‌గాతీసుకోవాలంటూ మీనాక్షి సూచించారు.


# వరి నాట్లు వేసిన విద్యార్థులు



ధర్మారం జూలై 15: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని స్మార్ట్ కిడ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం వ్యవసాయ క్షేత్ర పర్యటన చేశారు. పాఠశాల షెడ్యూల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యం వ్యవసాయ క్షేత్ర పర్యటనకు ధర్మారం శివారులోని పంట పొలానికి తీసుకెళ్లింది. వరి ఎలా పండిస్తారనే విషయాలను సమగ్రంగా పాఠశాల హెడ్‌మాస్టర్ బుధారపు రమాదేవి, కరస్పాండెంట్ బుధారపుమహేందర్ విద్యార్థులకు వివరించారు.సాగు చేయడానికి ముందు రైతులు తాము ఎంచుకున్న విత్తనాలతో వరి నారు పోసి ఎదిగిన అనంతరం కూలీలు నాటు వేస్తారని వారు వివరించారు. నాటు వేసిన తర్వాత ఎరువులు, కలుపు తదితర విషయాలను విద్యార్థులకు వెల్లడించారు. ఆరుగాలం ఎంతో కష్టించి వరి పండించి సమాజానికి ఆహారాన్ని అందిస్తున్న ఘనత రైతులదేనని వారు తెలిపారు. రైతు లేనిదే రాజ్యం లేదని వారే దేశానికి ఆహారాన్ని అందించే వెన్నెముక అని ఈ క్షేత్ర పర్యటనలో విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరి నాటు వేసే విధానాన్ని తెలుసుకొని విద్యార్థులు, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా వరి నాట్లు వేశారు.

# "మరో వారం రోజులూ వర్షాలు లేనట్లే": తెలంగాణ రైతులకు వాతావరణ శాఖ బ్యాడ్ న్యూస్

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సాధారణంగా జులై మాసంలో దట్టమైన మేఘాలు, ముసురు పట్టి ఉండాల్సిన వాతావరణం కాస్తా తీవ్రమైన ఎండలతో వేసవి కాలాన్ని తలపిస్తోంది. రాష్ట్రంలో మరో వారం రోజుల వరకు ఎక్కడా ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలు కనిపించడం లేదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాల ప్రభావం మందగించడంతో పాటు వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల వర్షాలు పూర్తిగా ముఖం చాటేశాయి. దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోవడంతో..



కొద్దిరోజులుగా ఇళ్లల్లో పక్కనబెట్టిన ఎయిర్ కూలర్లు, ఏసీలను ప్రజలు మళ్లీ ఆన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మహబూబ్‌నగర్‌లో భానుడి ప్రతాపం.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సాధారణం కంటే చాలా ఎక్కువగా పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మంగళవారం నాటి లెక్కల ప్రకారం.. రాష్ట్రంలోనే అత్యంత గరిష్ఠం గా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక్కడ సాధారణం కంటే ఏకంగా 6.9 డిగ్రీల సెల్సియస్ అదనంగా పెరిగి 38.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డవడం విశేషం. రాజధాని నగరం హైదరాబాద్‌లో 35.6 డిగ్రీల సెల్సియస్, ఖమ్మం జిల్లాలో 36.4 డిగ్రీల సెల్సియస్ చొప్పున పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉక్కపోత, ఎండల తీవ్రతతో పాటు ఈ నెల 20వ తేదీ వరకు రాష్ట్రంలో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని వాతావరణ శాఖ ప్రత్యేకంగా హెచ్చరించింది.రాష్ట్రంలో 28 శాతం వర్షపాతం లోటు!వర్షాలు పడకపోవడంతో రాష్ట్రంలో సాగునీరు, తాగునీటి లెక్కలపై ఆందోళన మొదలైంది. జూన్ 1వ తేదీ నుంచి మంగళవారం నాటికి తెలంగాణ వ్యాప్తంగా సగటున 214.4 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా.. కేవలం 154 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతం మాత్రమే కురిసింది. దీనివల్ల ప్రస్తుతానికి రాష్ట్రంలో 28 శాతం మేర వర్షపాతం లోటు కొనసాగుతోంది.నదిలో కొట్టుకుపోయిన 3 వేల గ్యాస్ సిలిండర్లు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..